డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ – గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.ఎ.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com

భవిత

నా పుట్టిన తేది 22-11-1959, పుట్టిన సమయం రాత్రి 8.30 ని॥లకు, నా సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయి తెలియజేయగలరు.

– యమ్. సుధాకరరావు, తెనాలి

సుధాకర్ గారు! మీ జాతకంలో 2002 నుంచి దాదాపు 2010 మే దాకా ఏలినాటి శని నడిచింది. మరల ఇప్పుడు 2011 డిసెంబర్ నుండి 2 1/2 సంవత్సరాలు అర్ధాష్టమ శని నడవబోతున్నది ఇప్పటికీ జీవితం అంతా.. మనుషులు మనస్తత్వాలు మీకు చాలా సమస్యలు ఏర్పరచి ఆశాభంగాలు కలిగి, మీరు వాటితో నలిగి మనసికంగా ఎంతో ఎదిగి వుండాలి? పైగా 2010 నవంబర్ నుంచి 2011 డిసెంబర్ దాకా బాధకుడి (బాధవ స్థానంలో వున్న శని) దశ వెళుతున్నది. ఇంటాబయట, కుటుంబంలో... అంతా సమస్యాత్మకంగా వుంది. మీకు కొన్ని పరిహారాలు అవసరం.. ఇవి పాటించండి...!

★ డైమండ్ ఎడమ చేతి మధ్యవ్రేలికి 13 సెంట్స్ పైన ధరించాలి (ఏ లోహంతో నైనా ఫరవాలేదు).

★ ప్రతి గురువారం క్రమం తప్పక దేవాలయ సందర్శన (సాయిబాబా) అవసరం.

★ ఈశాన్య దోషం (అంటే) ఇంటిముఖం... మొ॥వి లేని ఇంట్లో ఉండటం అవసరం. మీ పరిస్థితి జాతకంలో చూస్తే మీకున్న ఇల్లు ఈశాన్య ముఖంగానీ ఈశాన్యంలో దోషంగానీ వున్నట్లుంది.

★ వ్యక్తిగత జాతక పరిశీలన అవసరం

★★★

నా పుట్టిన తేది 10-10-1972, సమయం రాత్రి 11.15 మంగళవారం. జీవిత స్థిరత్వం మనశ్శాంతి కొరకు ధరించవలసిన రత్నం తెలుపగలరు.

– గుడిపాటి సురేష్‌బాబు, నెల్లూరు

ముందుగా ప్రతి విషయాన్ని భూతద్దంలో చూడటం మోహమాట పడటం, అందరికీ అపాత్ర దానాలు చేయటం ఇవి చాలా వరకు తగ్గించుట అవసరం. సెన్సిటివ్‌వెస్ చాలావరకు తగ్గించే మానసిక ప్రశాంతత వస్తుంది. జాతకంలో నడిచే దశలు అంతంత మాత్రంగా వున్నాయి. 2011 నవంబర్ నుంచి ఏలినాటి శని ప్రారంభం 2018 దాకా! స్థిరత్వం కోసం ఈలోగా గట్టిగా ప్రయత్నిస్తే మీ జాతకానికి లాభస్థానంలోకి వచ్చిన శని తప్పకుండా మేలు చేస్తాడు. మీరు పాటించవలసినవి...

★ డైమండ్ 'వెండి' తో ఎడమ చేతి మధ్య వ్రేలికి వెంటనే ధరించాలి.

★ ఇంటి వాస్తు పరిచూసుకొండి (ఈశాన్యం పనికిరాదు).

★ 'గణపతి హోమం' చేయించుకొండి.

★ 2017 నుంచి శుక్ర దశ మొదలైనా 2020 తర్వాతే సంతృప్తికరమైన జీవితం.

★ ప్రతి గురువారం మీకు అందుబాటులో వున్న ఏ దేవాలయానికైనా క్రమం తప్పక వెళ్ళండి.

★ ఏలినాటి శని తో క్రమశిక్షణాయుతమైన జీవితం ఉంటే ఇబ్బందులు పెద్దగా బాధించవు.

★★★

పద్మజారాణి గారికి నమస్కారాలు. మా అబ్బాయి పుట్టిన తేది. 27-03-1997 రాత్రి 3-45ని॥లకు. మా బాబు 5వ తరగతి వరకు స్కూల్ ఫస్టు. ఇపుడు 9వ తరగతి చాలా వెనుకపడినాడు. చదువులో మునుపటిలా చురుకుగా ఉండే మార్గం చెప్పగలరు.

– పూజారి సాయినాథ్, కర్నూలు

సాయినాథ్ గారూ, మీ అబ్బాయికి 2009 సెప్టెంబర్ నుంచి 7 1/2 సం॥ శని దశాకాలం ఆరంభం అయ్యింది. ఇది దాదాపుగా 2017 దాకా ఉంటుంది. అతనికి విద్యా కాలంలో వచ్చినందుచే శని ప్రభావం వలన విద్య ఆటంకాలు, ఇబ్బందులుంటాయి కంగారు పడాల్సిన పని లేదు. రెమెడీలు పాటించండి.

★ ఇంద్రనీలం 1 క్యారెట్ పైన కుడిచేతి మధ్యవ్రేలికి ధరించండి (ఏ లోహం అయినా).

★ ప్రతి ఆదివారం (నవగ్రహాలున్న) దేవాలయ సందర్శన చాలా మేలు.

★ శనికి తైలాభిషేకం ప్రతి సం॥ 2017 దాకా చేయించండి.

★ ఇంటికి 'తూర్పు' ద్వారం వుంటే అది అతనికి పరిపడదు అని గుర్తించి మంచిగా ఏ 'ఉత్తరం', 'పడమర' వున్న ఇల్లు తీసుకోవడం చాలా మంచిది.

★ నిత్యం 'ఆదిత్య హృదయ పారాయణ. ఆ అబ్బాయికి చాలా చాలా మంచిది.

★ ఆరోగ్యం కూడా అప్పుడు బాగుంటుంది.

★★★

నా పుట్టిన తేది. 6-9-1979. సమయం ఉదయం 6.30 నుండి 7.00 గం॥ల మధ్య పుట్టిన స్థలం కరీంనగర్. నాకు వివాహం ఎ మాసంలో జరుగును. ఇప్పటి నుండి ప్రయత్నించవచ్చా. పెళ్లై మంచి ఉద్యోగం ఎప్పుడు వస్తుంది.

– తిరుణాహకి సుధీర్, కరీంనగర్

సుధీర్! మీ జాతకంలో 2009 నుంచి 2011 నవంబర్ దాకా అష్టమశని నడుస్తుంది. మీ జాతకంలో గ్రహాలు దాదాపు 6 దాకా లగ్నంలో వున్నాయి. ఇదొక ప్రత్యేకమైన జాతకం. మీరు వ్యక్తిగతంగా చెప్పించికోవడం మేలు. మీకు జూన్ నుండి (2011) వివాహ సమయం ప్రారంభం అయ్యింది. మీరు ప్రయత్నాలిప్పుడు మొదలు పెట్టండి. నవంబర్ నాటికి చక్కని సంబంధం వస్తుంది. ధూషమాసంలో అవకాశాలున్నాయి. వివాహానికి (2012) ఇక వృత్తిపరంగా కూడా ఇదే అనుకూల సమయం అయితే 2011 'మే'లోపలే మీకు వృత్తిమార్పు కూడా సంభవించి వుండాలి.

రెమెడీలు:

1. పగడం ఎప్పుడూ ధరించవద్దు.
2. మీరు పుష్యరాగం, కెంపు కలిసి ధరించాలి.
3. డైమండ్ నవరత్నాలు, నీలం జోలికి వెళ్ళద్దు.
4. 'దక్షిణ' ద్వారం పనికి రాదు.
5. వాస్తు సరిచూసుకోండి.
6. తూర్పు, ఈశాన్యం బాగా పనికి వస్తాయి.
7. వాస్తుపరంగా (దక్షిణంలో ఇబ్బందులున్న) చేసే ప్రయత్నాలు కలిసి రావు.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..... పుట్టిన తేదీ : .....

పుట్టిన సమయం : ..... పుట్టిన వూరు (మండలం) : .....

ప్రశ్న : .....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత' 'సూర్య' ఆదివారం సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఫ్యాక్స్: 040 2360 0024. sunday@suryaa.com